RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శుక్రవారం 08 నవంబర్ 2024

Digital Edition



## డిప్యూటీ సీఎం తో హోంమంత్రి భేటీ..

మన సాక్షి గొంతుక డెస్క్ హోమ్ మంత్రిపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల అనంతరం ఏపీ రాజకీయాలు వేడెక్కిన విషయం తెలిసిందే.. ఈ విషయంలో హోం మంత్రి అనిత వివరణ ఇచ్చినప్పటికీ.. విమర్శలు మాత్రం ఆగలేదు.. ఈ క్రమంలో హోం మంతి అనిత ఆసక్తికర పోస్ట్ చేశారు.హోంమంత్రిపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల అనంతరం ఏపీ రాజకీయాలు వేడెక్కిన విషయం తెలిసిందే.. ఈ విషయంలో హోం మంత్రి అనిత వివరణ ఇచ్చినప్పటికీ.. విమర్శలు మాత్రం ఆగలేదు.. ఈ క్రమంలో హోం మంత్రి అనిత ఆసక్తికర పోస్ట్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ తో మార్యదపూర్వకంగా సమావేశమైనట్లు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామా హోంశాఖ తీసుకుంటున్న చర్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా గట్టి చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారన్నారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసంప్రతిక్షణం పరిశ్రమించే ప్రజా ప్రభుత్వం తమ కూటమిప్రభుత్వం అంటూ అనిత పేర్కొన్నారు.

## అర్ధరాత్రి మహిళలల రూమ్ లో సోదాలు ఏంటి..



మన సాక్షి గొంతుక డెస్క్ కేరళలో పోలీసుల తీరుపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. సోదాల పేరుతో పార్టీ మహిళా నేతలు ఉన్న గదుల్లోకి ప్రవేశించడం తప్పంటూ మండిపడ్డారు. మీడియా సమావేశంలో పాల్గొన్న ఆమె పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు.వయనాడ్, పాలక్కాడ్లో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరగునున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్లోని ఓ హోటల్లో ఉన్నారు. ఒక కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్తో లోపలికి ప్రవేశించారు. ఇదంతా సీసీటీవీలో రికార్డు కావడంతో అనుమానాలకు దారి తీసింది. ఎన్నికల వేళ నల్లధనాన్ని తీసుకువెళుతున్నారనే ఆరోపణలు వచ్చాయి.దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. సోదాలు నిర్వహించేందుకు పోలీసులు హోటల్కి వెళ్లారు. దీనిపై తాజాగా స్పందించిన ప్రియాంక గాంధీ.. పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. “సోదాల పేరుతో అర్ధరాత్రి వేళ మహిళలు ఉన్న గదుల్లోకి వెళ్లడం చాలా పెద్ద తప్పు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది” అని ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది. మరోవైపు.. దీనిపై భాజపా స్పందిస్తూ.. హోటల్ నుంచి నల్లధనాన్ని తరలించేందుకు కాంగ్రెస్కు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని తీవ్ర ఆరోపణలు చేసింది. కాగా.. కేరళలో కల్పతి రథోత్సవం ఉత్సవాల సందర్భంగా పాలక్కాడ్లో జరగాల్సిన ఉప ఎన్నికలను ఈసీ వాయిదా వేసింది. నవంబరు 20న ఎన్నిక జరగనుంది.

## ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఖబడ్దార్.



మన సాక్షి గొంతుక డెస్క్ ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. దీనికోసం అవసరమైన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజధాని పరిధిలోని తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ (జీఐఎస్)ను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. పాత ప్రభుత్వం దుర్మార్గంతో విద్యుత్ ఛార్జీలు కొంతవరకు పెంచాల్సి వచ్చిందన్నారు. అది తాను తీసుకొచ్చింది కాదని చెప్పారు. ఛార్జీలు పెంచకుండా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు. చరిత్రలో గుర్తుండిపోయేలా అమరావతి ఉద్యమం చేశారని చంద్రబాబు కొనియాడా ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు.అధికారం పోయాక వైకాపా నేతలు అభివృద్ధికి ఆటంకం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని.. మానసికంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి అనిత, ఎమ్మెల్యేలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బిడ్డలపైనాఇపారీతిన పోసులు పెట్టారనిపెడుతున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ బిడ్డలపైనా ఇష్టారీతిన పోస్టులు పెట్టారని.. అలాంటి వారిని వదిలిపెట్టాలా? అని ప్రశ్నించారు. బాంబులకు కూడా భయపడలేదని.. కానీ తన గురించి అసెంబ్లీలో దుర్మార్గంగా మాట్లాడినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. కొవ్వు ఎక్కువై నేరస్థులుగా తయారవుతున్నారని తీవ్ర స్వరంతో సీఎం వ్యాఖ్యానించారు. ఆ కొవ్వును కరిగిస్తామన్నారు.

“నేరస్థులు రాజకీయ ముసుగులో ఉన్నారు.. ఘోరాలు చేస్తున్నారు. ఆస్తులు కొట్టేస్తున్నారు. అదే సమయంలో ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం అంటున్నారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని సాక్షిలో ప్రసారం చేశారు. నేనూ నమ్మాను. ఆ తర్వాత అది భయంకరమైన హత్య అని తేలింది. కరుడుగట్టిన నేరస్థుడు ఎలాంటి పనులు చేస్తాడో గుర్తుపెట్టుకోవాలి. దేశం, ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తా. ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఖబడ్దార్. హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు. చేతగానితనం అనుకోవద్దు అన్నారు.

## పెట్టుబడులు తెచ్చినందుకు కేసు పెడతారా?



మన సాక్షి గొంతుక డెస్క్ “ రాష్ట్రానికి రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?” అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు. ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. అందులోనూ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ వేగవంతమైన నేపథ్యంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు.”జైలుకెళ్లేందుకైనా నేను సిద్ధమే. జైల్లో పెడితే యోగా చేసి.. పాదయాత్రకు సిద్ధపడతా. రాజ్భవన్లో కాంగ్రెస్, భాజపా ఒక్కటవుతున్నాయి. ఆ రెండు పార్టీలు ఒక్కటై భారాసను ఖతం చేసేందుకు యత్నిస్తున్నాయి. నన్ను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపడితే ఎదుర్కొంటా. విశ్వనగరాల సరసన హైదరాబాద్ను చేర్చాలనే ఉద్దేశంతోనే ఫార్ములా-ఈ కా రేసింగ్ను ఏర్పాటు చ

## ఒకే ఒక్కడు. సీఎం రేవంత్ రెడ్డి




మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కూమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేపు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నుంచి ముందుగా రేవంత్ రెడ్డికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్సుపూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

# శంకర్‌పల్లి పట్టణానికి పేరు ఎలా వచ్చిందంటే..?

### చిన్న శంకర్‌పల్లిలో కొలువైన పురాతన శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి /**








శంకర్‌పల్లి:శంకర్‌పల్లి పురపాలిక పరిధిలో పురాతన రాజరాజేశ్వరి దేవాలయం ఉంది. కొన్ని వందల సంవత్సరాల క్రితం అక్కడ శంకర దాసమయ్య అనే భక్తుడు ఆలయంలో పూజలు చేస్తూతపస్సు చేసేవాడు. మహిమ గలస్వామిగా పేరొందడంతో ఆయనను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు అక్కడకు వచ్చేవారు. కాలక్రమంలో దేవాలయం శంకరుడి ఆలయంగా పేరొందింది. జనం రాకపోకలు కొనసాగించడంతో సమీపంలో ఓ పల్లె ఏర్పడింది. శంకర దాసమయ్య పేరుతో అది శంకర్‌పల్లిగా మారింది. అనంతరం దాని సమీపంలో రైల్వే స్టేషన్ ఏర్పడడంతో గ్రామం విస్తరించింది. రైలు సదుపాయం ఉండడంతో వ్యాపార నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారితో శంకర్‌పల్లి పట్టణంగా విస్తరించింది. దేవాలయం ముందు అఖండ జ్యోతి వెలుగుతూ ఉండేదని చరిత్రకారులు చెబుతారు. ఇక్కడ వెలిగే అఖండ దీపం గోల్కొండ కోటపైకి కనిపించేదని చెబుతారు.చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వరి ఆలయం పచ్చని పొలాల మధ్యలో ఉంటుంది. స్వామి లింగ రూపంలో భక్తులకు దర్శనం ఇస్తాడు. అమ్మవారు పార్వతి దేవిగా, గణపతి, నంది లను దర్శనం చేసుకోవచ్చు. ఆలయ ప్రాంగణంలో పురాతన నాగదేవతలు రాతిపై చెక్కబడి ఉన్నాయి. త్రిదళం, ఏకబిల్వం చెట్లు కొన్ని సంవత్సరాల కిందటివి ఆలయం బయట ఉన్నాయి. పౌర్ణమి ముందు వచ్చే త్రయోదశి నాడు నందీశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేస్తారు. ఆలయంలో ప్రతి సోమవారం, పౌర్ణమి పర్వ దినాలలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం కొన్ని సంవత్సరాల నుండి చేస్తున్నారు. భజన కార్యక్రమాలు కూడా ఉంటాయి. శంకర్‌పల్లి పట్టణ కేంద్రం నుండి ఆలయానికి ఆటోల ద్వారా చేరుకోవచ్చు. రైల్వే స్టేషన్ నుండి సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉంటుంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించినల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ







**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నల్గొండ జిలా**

నల్లగొండ జిల్లా:మిర్యాలగూడ పట్టణం.యస్.పి కన్వెన్షన్ హౌసింగ్ బోర్డ్ నందు రావుల పెంట గ్రామ వాస్తవ్యులు.ఎమ్మెల్సీ ఆఫీస్ అడ్వకేట్(న్యాయవాది) జిన్నే శ్రీనివాస్ రెడ్డి,కవిత దంపతుల కుమార్తె దేవి ప్రియా - శరత్ కుమార్ రెడ్డి గార్ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు,తిప్పన విజయ సింహ రెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి తో కలిసి నూతన దంపతులను ఆశీర్వదించారు.ఎమ్మెల్సీ తో పాటుహలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,డి.సి.యం.యస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి,సీనియర్ న్యాయవాది ప్రతాప్ రెడ్డి,జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షుడు గోలి అమరేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్,ర్యాంబో శ్రీనివాస్ రెడ్డి,మాజీ రైతు బంధు సమితి సభ్యులు చవుగాని భిక్షం గౌడ్,పిఏసియస్ మాజీ చైర్మెన్ రాములు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం

### చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు

**మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి**



గురువారం రాయిన్ పల్లి ప్రాజెక్ట్ రాయిన్ పల్లి గ్రామములో 100% రాయితీ పై చెప పిల్లల విడుదల కార్యక్రమం మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలోఒక లక్ష 13 వేల 672 చేప పిల్లలను 1 లక్ష 80 వేల ఖర్చుతో చేప పిల్లలను విడుదల చేసినట్లు చెప్పారు.మెదక్ జిల్లాలో ఉచిత చేప పిల్లల పంపిణీ 100% రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి, వారి జీవితాలలో వెలుగులు నింపాలనేదే ఆశయంగా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని,మత్స్యకారులకు 5 లక్షల ప్రమాద బీమా చేశామనిమత్స్యకారులకు చేపలను అమ్మేందుకు 10 లక్షల విలువచేసే వాహనాలను 40% సబ్సిడీ తో అందిస్తున్నట్లుతెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 66 లక్షల చేప పిల్లలను దాదాపు 82 చెరువులల్లో ఉచితంగా విడుదల చేయడం జరిగిందన్నారు. మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు.చేప పిల్లలను పెంచి, వాటి ఉపాధిని పొందాలన్నారు. .ఈ కార్యక్రమంలోజిల్లా ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడుమానేగాళ్ళ రాంకిష్టయ్య,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీష్ హనుమంతరావు జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, అరి లక్ష్మణ్, మత్స్యశాఖసిబ్బంది సంతోష్, భరత్, డేవిడ్ మల్లేష్ జయరాం,యాదగిరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు

### కేంద్రాలను ఆకస్మికంగా

**తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.**



మన సాక్షి గొంతుక మెట్పెల్లి నవంబర్ 07: ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామంలో ఫ్యాక్స్ సెంటర్ మరియు మెట్పల్లి మండలంలోని ఆత్మా నగర్ గ్రామంలో ఐకెపి సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి తేమ, దాని మ్యాచర్ ను తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో , మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్ ,ఎమ్మార్వో, ఎంపీడివో, జిల్లా పౌర సర ఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల అధికారి జితేందర్, డిఆర్డిఓ రఘు వరణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పక్కాగా జరగాలని

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.





మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధితూప్రాన్ మండలం రావెల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు.సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా గాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యాచరణ తో ముందుకు పోవాలన్నారు ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకువినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**కందన మోని శోభ కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**



మన సాక్షి గొంతుక : యాచారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన మత్స్యకారుల కుటుంబం.కందన మోని మున్నయ్య భార్య కందనమోని శోభ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ధైర్యం నింపి ఆ కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, చెలమణి బాలకృష్ణ, ఎలకపల్లి రాజు యాదవ్ ,జకర్త రవి ముదిరాజ్, వారి కుటుంబ సభ్యులు గుంటి పుల్లమ్మ, గుంటి వెంకటేష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడేలా సమగ్ర సర్వే చేపట్టాలి

### పేదలకు నష్టం కలుగకుండా అధికారులు చొరవ చూపాలి

### తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అద్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్

మన సాక్షి గొంతుక: యాచారం



ప్రజలకు ఉపయోగపడే విధంగా సమగ్ర సర్వే చేపట్టాలని ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు సమగ్ర సర్వే చేపట్టాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అద్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ అన్నారు.తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ అధికారులు పేద వారికి,మధ్యతరగతి,సామాన్య కుటుంబాలకు ఎలాంటి నష్టం కలుగకుండా సర్వే ఫామ్లో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు.చిన్న విషయం తప్పుగా నమోదు చేసిన అది పేద,మధ్యతరగతి,సామాన్య కుటుంబాలకు నష్టం కలిగిస్తుందని తెలిపారు.గత బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే సమగ్ర సర్వేను చేసిందని,ఆ సర్వే పేదలు,మధ్య తరగతి,సామాన్య కుటుంబాలకు నష్టం కలిగించిందని ఆరోపించారు.గ్యాస్ కనెక్షన్ లేకున్నా ఉన్నట్టుగా,ఉండటానికి ఇల్లు స్థలం లేకపోయినా,ఇల్లు స్థలం ఉన్నట్టుగా,సమగ్ర సర్వే ఫామ్ లో ఇలాంటి ఎన్నో తప్పులు నమోదు చేశారని,దాంతో పేదవారు ఎమ్మార్వో ఆఫీస్ ల చుట్టూ తిరిగిన,ఆ తప్పులు సరికావడంలేదని ప్రవీణ్ పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి కరెక్షన్ ఆప్షన్ వస్తే చేస్తామంటూ అధికారులు దాట వేస్తున్నారని మండిపడ్డారు.ఇలాంటి తప్పుడు నమోదు వల్ల ప్రభుత్వం సంక్షేమ పధకాలకు అనర్హులు అని ప్రభుత్వ అధికారులు తేల్చి చెప్పడంతో వారు నిరాశ చెందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరగవలసిన సర్వే దాదాపు 10 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సర్వే ప్రతి కుటుంబానికి ప్రయోజనకారిగా ఉండాలని,అందుకు సర్వే సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అద్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ కోరారు.

# కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టుభద్రులనియోజకవర్గం నుండి ఉద్యమ యువ నేత సద్దాం హుస్సేన్‌పోటీ.

### ఒక్కఅవకాశం ఇవ్వండి శాసనమండలిలో నిరుద్యోగుల గొంతును వినిపిస్తా.జీవో నెంబర్ 46, 317 జీవలను రద్దు చేయిస్తా.

మనసాక్షి గొంతుక (మెదక్ ప్రతినిధి) మెదక్



కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ నియోజకవర్గం లోని నిరుద్యోగుల కోసం కోచింగ్ సెంటర్లు నా సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సద్దాం హుస్సేన్ తెలిపారు, 2025 ఫిబ్రవరిలో జరిగే పట్టబద్రుల నియోజకవర్గం నుండి మెదక్ జిల్లా పాపన్నపేట గ్రామవాసి అయినటువంటి సద్దాం హుస్సేన్ ఎమ్మె బీఈడి, పోటీకి సిద్ధమవుతున్నానని ప్రజా గొంతుకతో తెలిపారు ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని నిరుద్యోగుల కోసం నిరంతరం నిరుద్యోగుల హక్కుల కోసం శాసనమండలిలో నా యొక్క గొంతును వినిపిస్తానని, నిరుద్యోగ భృతి కోసం శాసన మండలి లో ప్రస్తావిస్తానని, సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు,మలిదశ ఉద్యమంలో 2009లో ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడే ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేను తెలంగాణ ఉద్యమంలో టీజేఏసీ జూనియర్ కాలేజ్ పాపన్నపేట కన్వీనర్ గా రిలే నిరాహార దీక్షలు బందులు రాస్తారోకోలు చేశానని,నిరుద్యోగులు నన్ను శాసనమండలికి పంపిస్తే నిరుద్యోగుల సమస్యలతో పాటు యువ నేతగా శాసన మండలి లో చరిత్రకి ఎక్కుతానని ఆయన ప్రజా గొంతుక మీడియాముఖంగా తెలిపారు, నిరుద్యోగులు ఎప్పుడు ప్రభుత్వానికి ఎన్నికల ముందటనే గుర్తుంటారని ఎన్నికలు అయిన వెంటనే నిరుద్యోగులను గోస ఎవరు పట్టించుకోరని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్‌ను 10 వేలకు పెంచాలి.

### రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇస్తామన్న రూ. 6 వేలకు పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు చేయాలి.

### పెన్షన్ పెంపు కోసం డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమంఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగారెడ్డి అధ్యక్షతనతో ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశంలో ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్‌ను రూ. 10,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగుల పెన్షన్‌ను రూ. 6,000లకు పెంచుతామని హామీ ఇచ్చి, ఇంకా అమలు చేయకపోవడంపై విమర్శలు చేశారు. పెన్షన్ పెంపుతో పాటు ఇతర హామీల అమలుకు డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు.దేశంలో 15 శాతం మంది వికలాంగులు ఉన్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ 2017 వంటి చట్టాలు అమలులో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. 2015లో ప్రారంభించిన యాక్సెసబుల్ ఇండియా క్యాంపెయిన్ 2024 నాటికి పూర్తవ్వలేదని, ప్రభుత్వం చట్టపరంగా వికలాంగులకు రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ రంగాల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు వికలాంగులకు ఇవ్వాలని కోరారు. అదనంగా, వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని, వికలాంగుల విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానం ఏర్పాటు చేయాలని, 2016 ఆర్పిడి చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి జెర్కొని రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎన్పిఆర్డి రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చెట్టు పూజలో పాల్గొన్న మల్లంపేట్ బీఆర్ఎస్ నాయకులు...

మన సాక్షి గొంతుక / దుండిగల్ / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ సురేష్..



బీహార్,ఒరిస్సాలోప్రసిద్ధి కాంచిన చెట్టు పూజను మల్లంపేట్ హనుమాన్ టెంపుల్ లోవారి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లంపేట్ టిఆర్ఎస్ యువ నాయకులు షామీర్పేట్ హనుమంతరావు, నీలం రెడ్డి,మాదాస్అజయ్ కుమార్,మణికంఠ రెడ్డి,ఉమేష్,సురేష్, హరేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకున్న మెదక్ ఎమ్మెల్యే

### అన్నదాత అభివృద్ధికి కృషి చేస్తాం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

మనసాక్షిగొంతుకమెదక్పతినిధిమెదక్ఎమ్మెల్యేమైనంపల్లిరోహిత్‌రావులక్ష్మినగర్‌గ్రామంలోసంఘయ్యకురైతుభీమాచెక్కునుఅందజేశారు.గురువారంఎమ్మెల్యేమండలంపరిధిలోనిగాజులగూడెం, చిత్రియాల,ఎన్కేపల్లి,బాచారం,చీకోడ్,కొత్త లింగాయి పల్లి,పాత లింగాయిపల్లి తో పాటు పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని,ఏ కష్టం వచ్చినా తోడుంటామన్నారు.సన్నరకం వడ్ల కు రూ.500 బోనస్ ఇస్తామన్నారు.రైతులకు రుణమాఫీ జరుగుతుందని,ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.అంతక ముందు ఏడుపాయల వనదుర్గమ్మ ను దర్శించుకున్నారు.ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఎమ్మెల్యే కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు జనార్దన్,ఆసిఫ్,నాగరాజు,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,పాపన్నపేట వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ గునిశెట్టి మల్లేశం,నాయకులు ప్రశాంత్ రెడ్డి,ఆకుల శ్రీనివాస్,గౌస్,రైతులు తదితరులు ఉన్నారు.





# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని పరిశీలించిన ప్రత్యేక అధికారి నాగమణి

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 07: కోరుట్ల మండలం లోని జోగిన్ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ని ప్రత్యేక అధికారి నాగమణి పరిశీలించారు.ఇందులో భాగంగా సిబ్బందికి తగు సూచనలు అందించారు.ధర్మారం గ్రామంలోని డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి నాగమణి సందర్శించారు.రైతులక



# కాంగ్రెస్ పార్టీ నుండి ఎంఎల్.సి టికెట్ ఆశిస్తున్న ఆల్ఫోర్స్ సంస్థ అధినేత నరేందర్ రెడ్డి

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి కూడా సిద్ధమే.....




మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 07: కోరుట్లలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు.దీనిలో భాగంగా కోరుట్ల ప్రెస్ క్లబ్ సభ్యులతో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నిరుద్యోగులు, పట్టుభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి సమావేశంలో వూట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2014 తర్వాత అనుకున్న స్థాయిలో ఉద్యోగాలు లేవు,సీఎం రేవంత్ రెడ్డి అద్వర్యంలో జాబ్ క్యాలేడంర్ విడుదల చేశారని తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత జాబ్ క్యాలేడంర్ ప్రకారమే ఉద్యోగ నియామకాలు జరిగేలా చర్యలు తీసుకుంటానని, విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనలో కృషి చేస్తా అని, రెగ్యులర్ ఉద్యోగులకు పాత ఫించన్ వచ్చేలా కృషి చేస్తా అని, ప్రైవేటు టీచర్ లకు కనీస వేతనం, ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తానని అలాగే ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న ఒకేషనల్ అధ్యాపకుల సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తానని అన్నారు.కోరుట్ల పట్టణాల్లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు, హై స్కూల్లలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఉర్దూ, ఇంగ్లీష్ మీడియలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులను నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓట్లను వేసి గెలిపించాలని కోట్లు అభ్యర్థించారు.తాను కాంగ్రెస్ పార్టీ నుండి ఎంఎల్.సి టికెట్ ఆశిస్తున్న అని, ఒక వేళ కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని అన్నారు.ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత భవిష్యత్తును అందించమన్నారు. ఇప్పుడు నిరుద్యోగులు పట్టభద్రులకు అండగా ఉండడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు. నిరుద్యోగులు పట్టుభద్రుల సమస్యల పట్ల శాసనమండలిలో ఇంతవరకు సమగ్రమైన చర్చ జరగలేదని, వారి సమస్యలపట్ల అవగాహన ఉన్న నేను వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతంగా ముగించిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.అతి తక్కువ సమయంలో నిరంతరం శ్రమిస్తూ ఓటరు నమోదులో చురుకుగా పాల్గొని ఒక లక్ష ఇరవై మూడు వేల సభ్యత్వం కు కృషిచేసిన టీం సభ్యులను వూట్కూరి నరేందర్ రెడ్డి అభినందించారు

# ఒకే ఒక్కడు. సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్

మన సాక్షి గొంతుక డెస్క్

సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కూమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తీ రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేపు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా




ఉండగా..రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్‌పార్టీశ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

# కులగణన దేశానికే రోల్ మోడల్ జాజుల శ్రీనివాస్ గౌడ్



మన సాక్షి గొంతుక /చౌటుప్పల్కుల గణనలో టిఆర్ఎస్, బిజెపి పార్టీల వైఖరి ఏమిటి కెసిఆర్, కిషన్ రెడ్డిలు కులగణనపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని, కుల గణన కు బీసీలు అందరూ సహకరించాలనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్. తెలిపారు. కుల గణన దేశానికే రోల్ మోడల్ కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి నిర్వహిస్తున్న కుల గణన సర్వేను స్వాగతిస్తున్నామని తెలిపారు. కులగణలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక కోటి 17 లక్షల పైచిలుకు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. కులాల వారిగా డేటా లేకపోతే బీసీలకు కోటా దక్కదని తెలిపారు. బీసీ కుల గణన జరగకుండా బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసిఆర్, బిజెపి పార్టీ నాయకులు కిషన్ రెడ్డి కుల గణన వారి వైఖరి ఏమిటో తెలపడం లేదనీ, మీరు నోరు మెదిపి మీ వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పండి అని ప్రశ్నించారు. డీకే అరుణ, రాజాసింగ్, బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి లాంటివారు కులగల దేనికోసమని అడుగుతున్నారు వారికి తెలియదా కులగన దేనికోసమని వారికి తెలియదా పూటకు పార్టీ మార్చే మహేశ్వర్ రెడ్డి కులగనుల గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కులగలపై వారి వైఖరిని తెలియజేయాలని కోరారు. లేనిపక్షంలో ఎలక్షన్ సమయంలో ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. నాటి అద్వానీ మండల కమిషన్కు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. బీసీలకు రాజకీయంగా చైతన్యం ఉంది అని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలు 2014లో నిర్వహించారని, 10 సంవత్సరాలు పూర్తయిందని అప్పటి జనాభా 132 కోట్లు ఉందని, 2024 లో 142 కోట్ల జనాభా అయిందని తెలిపారు. బీసీ కులాలపై కొంతమంది నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇలాంటి కుట్రలకు కేంద్ర రాష్ట్ర పార్టీలు బాధ్యత వహించాలని హెచ్చరించారు. అన్ని పార్టీలకు బీసీల 60 శాతం మద్దతు అవసరం ఉందని తెలిపారు. అలాంటప్పుడు బీసీలకు మీ మద్దతు ఉందా లేదా తెలపాలని కోరారు. కులగణన బీసీ ఆకాంక్షని తెలిపారు. కొంతమంది వ్యక్తులు బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వారు బీసీలపై కుట్రలు మానకపోతే తగిన సమయంలో బుద్ధి చెప్పక తప్పదని అన్నారు. కులగనలకు కాంగ్రెస్ పార్టీ టోల్ ఫ్రీ నె ఎస్ లాంటి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమగ్ర సమగ్ర కులగణన సర్వేకు బీసీలు అందరూ సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి సిలివేరు శ్రీనివాస్, వెంకటేశం, సతీష్ నరేష్ భరత్ సాయి నవీన్ పవన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎద్దుహరీష్..

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంనేడు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి బచ్చన్నపేట మండలం నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఎంతో మందికి ఆదర్శం అనీ సామాన్య కార్యకర్తగా రాజకీయాల్లో అడుగుపెట్టిన రేవంత్ ఆ తరవాత అంచెలంచెలుగా ఎదిగి సీఎం స్థాయికి ఎదిగారు.జడ్పీటీసీ తరవాత ఎమ్మెల్యేగా పనిచేశారు. తరవాత ఎంపీగా ఇప్పుడుఏకంగాసీఎంగారాష్ట్రాన్ని



.తెలంగాణవచ్చినతరవాతపదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్ ను గద్దె దించడం అంటే అంత సులువైన విషయం కాదు. కానీ తన మాట తీరుతో, పనితనంతో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా వ్యవహరించి పీసీసీ పదవిని అందుకుతున్నారు. పీసీసీగా సైతం తమ మార్క్ చూపించిన రేవంత్ ఎన్నికల్లో పార్టీని ముందుండి నడిపించారు. దీంతో పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటూ ముఖ్యమంత్రి అయ్యారు. ప్రస్తుతం ఆయన తనదైన రీతిలో పాలిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు అని చెప్పారు.

# ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో ఫేక్ మెసేజ్ లు.మోసపూరితమైన మెసేజ్ లను నమ్మొద్దు. రెస్పాండ్ కావద్దు.

మన సాక్షి గొంతుక, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.ములుగు నవంబర్ 7: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో, సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు.కలెక్టర్ దివాకర టి. ఎస్. పేరు, ఫొటోతో ఫేస్ బుక్ ఐడీని సృష్టించి సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే వారి ఖాతాలకు ఫ్రెండ్ రిక్వెస్టు పంపిస్తున్నారు. వారు అక్సెప్ట్ చేసిన అనంతరం మెస్సెంజర్ లో మెసేజ్ లు పలువురికి మేసేజ్‌లు పంపించారు.దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర టి.ఎస్. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు.పై నంబర్ మోసపూరిత మైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్



కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

# ఎయిర్ పోర్ట్ స్థల పరిశీలన

మన సాక్షి గొంతుకన్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:గురువారం రోజున రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు మామునూర్ ఎయిర్



పోర్ట్ ను సందర్శించి అనంతరం గుంటూరుపల్లిలో జరిగిన నక్కలపల్లి, గాడిపల్లి, గుంటూరుపల్లి గ్రామాలకు చెందిన ఎయిర్ పోర్టు భూ నిర్వాసితుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కె ఆర్ నాగరాజు, పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి, పశ్చిమ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి గార్లతోపాటు 41 వడివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు “ కలకోట్ల యాకూబ్ “ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి మీద అభిమానం పాదయాత్ర చేస్తున్నయువకుడు

## సిఎం పై అభిమానంతో పాదయాత్ర

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వగలబోయిన శ్రీకాంత్ గౌడ్ కొడవటూరు నుండి యాదగిరిగుట్ట వరకు 8వ తేదీన రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో ఉండాలని పాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రం వరకు చేరుకున్న పాదయాత్రలో సీనియర్ నాయకుడు బాలకిషన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని యువకుని అభినందించి, శాలువతో సన్మానించారు. అనంతరం యువకుడు వగలబోయిన శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శు క్రవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాదయాత్ర చేస్తున్నామని, వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సిద్దేశ్వరుడి ,యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస%ా

